# కొంతయినా ఇతరులకు సేవచేస్తాం

ఉడాకాలనీ, జూన్ 23 (న్యూస్‌టుడే): సమాజసేవా కార్యక్రమాల్లో భాగంగా 'మై ఇండియా' అనే సేవాసంస్థ విద్యార్థులు శుక్రవారం స్థానిక కేంద్ర ఆస్పత్రిలో రోగులకు, లెప్రసీ వార్డులో గల రోగులకు పళ్లు పంచిపెట్టారు. సంస్థ స్థాపించి ఏడాది గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. రోజుకు ఒక రూపాయి లెక్కన ప్రతి ఒక్కరం పొదుపుచేస్తూ ఆ మొత్తాలతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తామంతా ఎం.బి.ఎ, ఎం.సి.ఎ, బీటెక్, ఎం.బి.బి.ఎస్, సాఫ్ట్‌వేర్ ఇజినీరింగ్ కోర్సులు చదువుతున్నామన్నారు. కొంత సమయాన్ని కేటాయించి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పి.రాజేష్, కె.గోవింద్, పి.వి.ప్రసాద్, టి.కె.కె. రాజు, బి.ఎస్.శంకర్, యల్.శ్రీను తదితరులు వివరించారు



రోగులకు పళ్లు అందజేస్తున్న విద్యార్థులు